క్లుప్తంగా

జాగ్రత్తలు పాటించాలి

లింగాల: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ ముందుజాగ్రత్తలు పాటించాలని జిల్లా మలేరియా అధికారి (డీఎంఓ) శ్రీనివాసులు కోరారు. మండలంలోని అవుసలికుంట, కొత్తకుంటపల్లి గ్రామాల్లో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 60మందికి వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. అదేవిధంగా దోమల నివారణ మందును పిచుకారీ చేయించారు. కార్యక్రమంలో వైద్యాధికారి సంతోష్, సూపర్‌వైజర్ హన్మంతు, హెచ్ఏలు రాంచందర్, మల్లేష్, సర్పంచ్ పర్వతాలు, పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్ రూరల్: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వసతిగృహాల విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు. సమావేశంలో కార్తీక్, రామకృష్ణ, తరుణ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అనంత పద్మనాభస్వామి వ్రతం



తాడూరు: మండలంలోని శిర్సవాడ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ఆవరణలో గురువారం అనంత పద్మనాభస్వామి నోములు, వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, పూజారి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు.

నేడు జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

లింగాల: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం జిల్లాస్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు హెచ్ఎం శేఖర్, పీడీ స్వరూప గురువారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నాలుగు డివిజన్ల నుంచి 250మంది క్రీడాకారులు పాల్గొంటారని పేర్కొన్నారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. క్రీడల నిర్వహణకు మైదానాన్ని చదును చేయించారు.

జిల్లా కమిటీ ఎన్నిక

కందనూలు: జిల్లా కేంద్రంలో గురువారం తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్ ఎన్నిక కాగా, రాష్ట్ర అధ్యక్షుడు కనకచంద్రం నియామక పత్రాలను అందజేశారు.

స్వామినాథన్ మృతి దేశానికి తీరనిలోటు

కందనూలు: వ్యవసాయ శాస్త్రవేత్త, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ మరణం దేశానికి తీరనిలోటని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణయ్య, శ్రీధర్‌శర్మ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. స్వామినాథన్ వ్యవసాయ రంగానికి అందించిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

విద్యార్థి ప్రతిభ

కల్వకుర్తి: మండల కేంద్రానికి చెందిన భాగ్యలక్ష్మి, సైకిలాబ్‌ల కుమారుడు శృతిక్ సిద్ధార్థ వట్టెం నవోదయలో సీటు సాధించాడు. విద్యార్థి సీటు సాధించటంపై ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జీవితంలో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.

ఆర్థికసాయం అందజేత

తెలకపల్లి: మండలంలోని నడిగడ్డకు చెందిన ఇమ్మడి బక్కయ్య బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ మధు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, రైతు సంఘం నాయకుడు మాధవరెడ్డి గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. వారి వెంట సర్పంచ్ ఈశ్వరయ్య, చిన్నయ్య, గోవర్ధన్‌రెడ్డి, సురేష్, కృష్ణయ్య ఉన్నారు.

సీసీరోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలి



వెల్దండ: మండలంలోని నారాయణపూర్‌తండాలో గురువారం సీసీరోడ్డు నిర్మాణ పనులను వైస్‌ఎంపీపీ శాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రత్యేక చొరవతో సీసీరోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గోపాల్‌నాయక్, లక్ష్మి ఉన్నారు.

ఉత్సాహంగా మిలాదున్నబీ ర్యాలీలు

కల్వకుర్తి/టౌన్/రూరల్: మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం మిలాద్–ఉన్–నబీ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాతబజార్ నుంచి ర్యాలీ నిర్వహించి, మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మండలంలోని మార్చాల తదితర గ్రామాల్లో మిలాద్–ఉన్–నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీఎస్పీ పార్థసారధి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లగౌడ్, కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలో మిలాద్–ఉన్–నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు నిర్వహించిన ర్యాలీలో ప్రభుత్వ విప్ గువ్వల బాల్‌రాజ్ పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిద్ధిఖ్, అమీనొద్దీన్, ఖలీల్, గౌస్, అమేర్, మంజూర్, రహ్మత్, మోయిజ్, అన్వర్, కుత్‌బుద్దీన్, ఫజిల్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంతోపాటు జటప్రోల్ గ్రామంలో మిలాద్–ఉన్–నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని షరీఫ్ ఇంటి నుంచి ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మత పెద్దల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



కల్వకుర్తిలో రక్తదానం చేస్తున్న ముస్లింలు

చారకొండ: మండలంలోని జూపల్లిలో ముస్లింలు మిలాద్–ఉన్–నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో షబ్బీర్, రియాజ్, సిరాజ్, అక్రమ్ ,సాధిక్, గౌస్, మజీద్ పాల్గొన్నారు.

దోమలపెంట: మండలంలోని పలు గ్రామాల్లో మిలాద్–ఉన్–నబీ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

లింగాల: మండలంలోని లింగాల, అంబట్‌పల్లి గ్రామాల్లో ముస్లింలు మిలాద్–ఉన్–నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మసీదుల్లో జాగారం ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

మన్ననూర్: మండలంలోని పలు గ్రామాల్లో మిలాద్–ఉన్–నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మసీదులను విద్యుత్ దీపాలతో అలంకరించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రహీం, నసీర్, గయాజొద్దీన్, ఖాదర్, నయిముల్లా, ఇస్మాయిల్, ఖలీముల్లా, మేరాజ్, అజ్మత్, అజ్జు, మన్సూర్, జావీద్ పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో..



చారకొండ మండలం జూపల్లిలో..



లింగాలలో..

అంగన్‌వాడీల వంటావార్పు

కొల్లాపూర్: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో అంగన్‌వాడీ వర్కర్లు గురువారం వంటావార్పు చేపట్టారు. అనంతరం సమ్మె శిబిరం వద్ద సహపంక్తి భోజనాలు చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఈశ్వర్, నీరజ, లక్ష్మి, చెన్నమ్మ, నిర్మల, ఈశ్వరమ్మ, రాధ పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.

తాడూరు: మండల కేంద్రంలో అంగన్‌వాడీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. సుచిత్ర, అలివేల, విజయ, భారతి, అరుణ పాల్గొన్నారు.

తెలకపల్లి: నిరవధిక సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గోపస్ లక్ష్మణ్, చంద్రకళ, అక్బరి, జహీరాబేగం, మైమునా, సుకన్య పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో అంగన్‌వాడీలు వంటావార్పు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నిర్మల, సాయిలీల, అలివేల, పద్మ, కృష్ణవేణి, ఖాజాబీస్, సులోచన, భాగ్యమ్మ, పార్వతమ్మ, సువర్ణ పాల్గొన్నారు.



కోడేరులో వంటావార్పు చేపట్టిన అంగన్‌వాడీలు

కోడేరు: అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని మండల అధ్యక్షురాలు లక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో వంటావార్పు నిర్వహించారు. కార్యక్రమంలో పద్మ, శిరీష, వరలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో అంగన్‌వాడీలు వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్. రమాదేవి, పద్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆశాల వేతనాలు పెంచాలి



తాడూరులో నిరసన వ్యక్తం చేస్తున్న ఆశావర్కర్లు

తాడూరు: ఆశావర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాశన్న, సుజాత, రాములమ్మ, పూర్ణిమ, జ్యోతి, భాగ్యలక్ష్మి, పద్మజ పాల్గొన్నారు.

కొల్లాపూర్: ఆశావర్కర్ల వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద ఆశావర్కర్లు చేపట్టిన సమ్మె శిబిరంలో గురువారం చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. శ్రీదేవి, శివలీల, చెన్నమ్మ, గౌరమ్మ, వకులాదేవి, గీత, దీప, అరుణ , మహాలక్ష్మి పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: ఆశా కార్యకర్తలు చేపట్టిన సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.

వెల్దండ: మండల కేంద్రంలోని ఆశా కార్యకర్తలు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్వప్న, సుజాత, లక్ష్మి, జమున, కళమ్మ, చంద్రకళ పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో ఆశావర్కర్లు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పుష్ప, కురువమ్మ, శ్రీలత, స్వప్న పాల్గొన్నారు.

చారకొండ: ఆశా కార్యకర్తలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలు చేపట్టిన సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో బాల్‌రాంగౌడ్, విద్యారాణి, వలియా, రాములమ్మ, రాణి, సుజాత, సనా పాల్గొన్నారు.

ఉప్పునుంతల: ఆశా వర్కర్లకు పనికి తగిన వేతనం ఇవ్వాలని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మల్లేష్, రజిత, విజయ, అనూష, చంద్రకళ, పార్వతమ్మ, పద్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పెద్దకొత్తపల్లి: మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి జెడ్పీటీసీ మేకల గౌరమ్మ తన అనుచరులతో కలిసి బుధవారం రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా, కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాసులు, ఎంపీటీసీలు మంగమ్మ, ఆంజనేయులు, సర్పంచ్ దేవేందర్, ఉపసర్పంచ్‌లు మల్లయ్య, కొండల్‌రావు, జగన్, ఎల్లయ్య, రామకృష్ణ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంత పాలన



అచ్చంపేట/ఉప్పునుంతల: రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం నియంత పాలన సాగిస్తుందని, ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జ్ బోగిరెడ్డి లచ్చిరెడ్డి, రాంచంద్రయ్య అన్నారు. అచ్చంపేట మండలం హాజీపూర్, ఉప్పునుంతల మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన బీజేపీ బూత్ స్వశక్తి అభియాన్ సమావేశాల్లో వారు మాట్లాడారు. బూత్ శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు పూర్తిస్థాయిలో పనిచేయాలని కోరారు. అక్టోబర్ 1న పాలమూరులో నిర్వహించనున్న ప్రధానమంత్రి మోదీ సభకు భారీగా తరలిరావాలని కోరారు. సమావేశంలో శ్రీకాంత్ భీమా, రేణయ్య, ఆంజనేయులు, బాలకృష్ణ యాదవ్, పత్యానాయక్, కురుమూర్తి, ప్రదీప్‌రెడ్డి, గండికోట కృష్ణ, శంకర్‌నాయక్, వావిలాల రమేష్ పాల్గొన్నారు.

వినాయకా.. సెలవిక



సిర్సనగండ్లలో గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు

కల్వకుర్తి టౌన్: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని కొలువుదీరిన గణనాథుడి నిమజ్జనోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో బుధవారం సాయంత్రం ప్రారంభమైన వేడుకలు గురువారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. యువత, చిన్నారులు, మహిళలు వేడుకలను వైభవంగా నిర్వహించారు. స్థానిక ఎర్రకుంటలో 130 వరకు విగ్రహాలు నిమజ్జనానికి రాగా, మరో 30 వరకు విగ్రహాలు కేఎల్ఐ కాల్వలో వేసినట్లుగా మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ తెలిపారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని హనుమాన్ ఆలయంలో గణేశ్ లడ్డూ వేలం పోటాపోటీగా సాగింది. నరేష్‌యాదవ్ అనే వ్యక్తి రూ.లక్ష 60వేలకు వేలం పాడి లడ్డూను కైవసం చేసుకున్నారు. పోస్టాఫీస్ సమీపంలో శివాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలంలో గోవింద్ రూ.లక్ష 17వేలకు దక్కించుకున్నారు.

చారకొండ: మండలంలోని చారకొండ, సిర్సనగండ్ల, జూపల్లి గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. సిర్సనగండ్ల అయోధ్యనగర్‌లో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, లడ్డూ వేలం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



కల్వకుర్తిలో..

కోడేరు: మండలంలోని నార్యానాయక్ తండాలో గణేశ్ లడ్డూకు నిర్వహించిన వేలంలో డాక్టర్ రాత్లావత్ రాందాసునాయక్ రూ.లక్ష 11వేలకు దక్కించుకున్నారు. భాస్కర్‌నాయక్, భాషా పాల్గొన్నారు.

బల్మూర్: మండలంలోని రామాజీపల్లిలో ఎంటీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను గ్రామానికి చెందిన మాదంశెట్టి వెంకటయ్య రూ.66వేలకు వేలం పాడి దక్కించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు.

తెలకపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో గణేశ్ నిమజ్జనోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణేశ్ లడ్డూను వేలం వేయగా, గ్రామానికి చెందిన మామిళ్లపల్లి సాయిబాబు రూ.81వేలకు దక్కించుకున్నారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు.



కల్వకుర్తిలో రూ.లక్ష 60వేలకు లడ్డూను కైవసం చేసుకున్న గోవిందు



తెలకపల్లిలో రూ.81వేలకు గణేశ్ లడ్డూను దక్కించుకున్న సాయిబాబు



నార్యానాయక్‌తండాలో రూ.లక్షా 11వేలకు లడ్డూను దక్కించుకున్న రాందాసునాయక్

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం



రంగాపూర్‌తండాలో జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రభుత్వ విప్ బాల్‌రాజ్

వంగూరు: అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాల్‌రాజ్ అన్నారు. మండలంలోని ఉల్పరలో గురువారం 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌తోపాటు ఆరు గ్రామాల్లో పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20లక్షల చొప్పున కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరడంతోపాటు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమమ్మ, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ సంధ్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ రాజేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హమీద్, సర్పంచులు శ్రీజరామకృష్ణారెడ్డి, సరిత, లావణ్య, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, గణేశ్‌రావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కోడేరు: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కర్రెన్నబావితండాలో గురువారం బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండావాసుల విజ్ఞప్తి మేరకు ఎస్‌బీఎఫ్ నిధులు రూ.2కోట్ల 10లక్షలతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సింగిల్‌విండో డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏఈ నరేందర్ సేవలు మరవలేనివి



మాట్లాడుతున్న వంశీకృష్ణ

మన్ననూర్: దివంగత పంచాయతీరాజ్ ఏఈ దాసరి నరేందర్ సేవలు మరవలేనివని పలువురు కొనియాడారు. గురువారం స్థానిక గిరిజన భవన్ సమీపంలో నిర్వహించిన నరేందర్ సంతాప సభకు డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ, పాలెం వ్యవసాయ విశ్వవిద్యాలయం సీనియర్ సైంటిస్టు గోవర్ధన్, డీఈ గోవర్ధన్, సీపీఎం నాయకుడు, సర్పంచ్ దేశ్యానాయక్ హాజరై మాట్లాడారు. అందరి బాగు కోసం కృషి చేసిన నరేందర్ ప్రజల హృదయాల్లో ఎప్పటికీ బతికే ఉంటారన్నారు. సుమారు 23 ఏళ్లుగా ఉన్నత ఉద్యోగం చేస్తూ కనీసం స్వంత ఇల్లు కూడ నిర్మించుకోలేదన్నారు. అమ్రాబాద్, అచ్చంపేట పరిసర ప్రాంతంలో మరో పుచ్చలపల్లి సుందరయ్యగా చెప్పుకోవచ్చని కొనియాడారు. మహేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు, నాసరయ్య, పర్వతాలు, బాలకిష్టయ్య, గోపాల్, రామస్వామి ఎల్లస్వామి పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న సత్యనారాయణ

మన్ననూర్: ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 30న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రీజియన్ చైర్మన్ జూలూరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. అమ్రాబాద్ మండలం మన్ననూర్‌లో గురువారం ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. జనాభాలో 10శాతం ఉన్న ఆర్యవైశ్యులు ఉండగా, పేద కుటుంబాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చినప్పటికీ ఆచరణలో అమలుకు నోచుకోలేదన్నారు. పేరుకు మాత్రమే అగ్రకులంగా ఉన్న ఆర్యవైశ్యుల్లో 60శాతం పేదలు ఉన్నారని తెలిపారు. కూలీ పనులు చేయలేక.. ప్రభుత్వాల సహాయం అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్న నిరసన దీక్షకు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వెంకటరమణ, సాయిబాబు, రమేష్, భాస్కర్, శ్రీనివాసులు, జగదీశ్వర్ తదితరులు ఉన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



అచ్చంపేటలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్: జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవనంలో గురువారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు వార్ల వెంకటయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యజించిన వీరుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మధుగౌడ్, నితీన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్, శ్రీనివాసులు, స్టీఫెన్, శివ, మల్లేష్ పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: పట్టణంలోని బీసీ బాలుర వసతిగృహంలో భగత్‌సింగ్ జయంతిని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సైదులు, మహేష్, ఆంజనేయులు, శివ, అంజి, బాలు, రాజేష్, సతీష్, శ్రీను పాల్గొన్నారు.

కొల్లాపూర్: ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శివవర్మ, తారాసింగ్, రామకృష్ణ, రాజు, నందకుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

తాడూరు: మండలంలోని అంతారంలో డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భరత్, లక్ష్మయ్య, కృష్ణయ్య, ఆంజనేయులు, మశన్న పాల్గొన్నారు.

కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



జిల్లా కేంద్రంలో దీక్ష చేపట్టిన కార్మికులు

నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్నభోజన పథకం కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పాత కలెక్టరేట్ వద్ద మధ్యాహ్నభోజన పథకం కార్మికులు చేపట్టిన రిలే నిరాహారదీక్షకు మద్దతు ప్రకటించి మాట్లాడారు. మధ్యాహ్నభోజన పథకం కార్మికులకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడం తగదన్నారు. జీఓనం.8 ప్రకారం వేతనాలను ఏరియర్స్‌సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు పార్వతమ్మ, చిట్టెమ్మ, అలివేల పాల్గొన్నారు.

తెలకపల్లి: మండలంలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సమ్మె చేపట్టారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకురాలు చంద్రకళ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సరస్వతి, పుష్ప, గీత, రాణి, లక్ష్మీదేవమ్మ, రాములమ్మ, ప్రశాంతి పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించేవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో నిర్మల, శాంతమ్మ, అనురాధ, వెంకటమ్మ, కళమ్మ పాల్గొన్నారు.

పాఠశాలకు సామగ్రి వితరణ

తెలకపల్లి: మండలంలోని నడిగడ్డ ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం విధులు నిర్వహించిన తిమ్మారెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం అతడి భార్య సులోచన, కుమారులు ప్రణీత్, భరత్ పాఠశాలకు వాటర్‌ఫిల్టర్‌తోపాటు నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. సర్పంచ్ ఈశ్వరయ్య, హెచ్ఎం విజయభాస్కర్, జైపాల్‌రెడ్డి, బాలీదన్న, అజయ్‌కుమార్ ఉన్నారు.